## రైతన్నల కళ్ళలో ఆనందం తాండవం

- రూ. 5వేలు కాదు 6వేలు - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోంత నిధులతో ఉచిత బోర్లు


బోర్లు వేయిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త** : రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు వేల మంది పేద రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తామని ఇటీవల ప్రకటించారు. అయితే రైతుల సంఖ్య ఎరగడంతో బోర్ల సంఖ్యలను ఆరు వేలకు పెంచారు. ఎమ్మెల్యే నిర్ణయంతో నియోజకవర్గంలో రైతుల కళ్లలో ఆనందం తాండవిస్తోంది. రాప్తాడు మండలం గొల్లపల్లి గ్రామంలో రైతు దాసిరెడ్డి పొలంలో ఉచిత బోరును ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఇప్పటికే ఆత్మకూరు , రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో రిగ్గు ఏర్పాటు చేసి ప్రారంభించారు. దాదాపు300 మంది పైగా బోర్లు వేయించాం. ఆరు వేల బోర్లు వేసే దాకా ఈ ప్రక్రియ నిరంతరాయం గా కొనసాగుతుంది. రైతులకు నీల్లు ఇస్తే జీవనం పోయే ప్రాణానికి అమృతం ఇచ్చినట్లేననీ దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భావించేవారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. సాగు, తాగునీటి కోసం నిరంతరం తపన పడేవారు వైఎస్ఆర్ అని.. ఆయన స్ఫూర్తితోనే పేద రైతులకు ఉచిత బోర్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు, సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. ఇలా ఉండగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేపట్టిన ఉచిత బోర్లు కార్యక్రమం నియోకవర్గమే కాదు జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రశంశలు అందుకుంటోంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు కార్యకర్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎడిసిసి బ్యాంకు ద్వారా త్వరలో వాహన రుణాలు

- ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత


బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న ఏడిసిసి చైర్మన్ లిఖిత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త** : ఎడిసిసి బ్యాంకు ద్వారా టూవీలర్, ఫోర్ వీలర్ వాహనాల రుణ సౌకర్యం అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత పేర్కొన్నారు. ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బుధవారం పాలక వర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లిఖిత మాట్లాడుతూ.. ఎడిసిసి బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే రుణ సౌకర్యాన్ని పెంచడంతోపాటు అన్ని బ్యాంకులలో కంప్యూటీకరణ చేపడుతున్నామన్నారు. ఎడిసిసి బ్యాంకు పరిధిలో ఫేసియల్ హాజర్‌ను అన్ని బ్రాంచులలో ప్రవేశ పెట్టనున్నామన్నారు. ఆదివారం కూడా బ్యాంకు సేవలను ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, ఎడిసిసి బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో బ్యాంకు సీఈఓ రాంప్రసాద్‌తోపాటు పాలక వర్గ సభ్యులు శంకర్‌రెడ్డి, రామాంజినేయులు, హైదర్‌వలి, జనార్ధన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కారుణ్యతోపాటు బ్యాంకుసిబ్బంది పాల్గొన్నారు.

## సరైన జాగ్రత్తలతో దీపావళి జరుపుకోండి

- జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఇంటిల్లిపాది ఇష్టపడే దీపాశలి పండుగ ఆనందంగా జరుపుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి సూచించారు. పొరపాటున జరిగే కొన్ని తప్పిదాలు, తీవ్ర సమస్యలు తెచ్చిపెట్టే అవకాశం ఉందని గుర్తించాలన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకుని దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు.

**దీపాశలి ఆనందంగా సాగాలంటే.. జాగ్రత్తలు తీసుకోవాల్సిందే.. :-** పిల్లతోపాటు పెద్దలు కాటన్ దుస్తులనే ధరించాలి, దీంతో నిప్పు రవ్వలు రాజుకోకుండా దుప్లట్లు కప్పి మంటలను నిరోధించాలి. ఉందుగా, ఎలాంటి అగ్ని ప్రమాదం సంభవించినా వెంటనే మంటలను అదుపు చేసేందకు బకెట్‌లో నిండుగా నీళ్ల పక్కన పెట్టుకోవాలి, వెంటనే ఫైర్ స్టేషన్ పోలీస్ స్టేషన్‌లకు ఫోన్ చేయాలి. చల్లదనం కోసం ఇంటి ముందు లేదంటే మేడపై తాటాకులు, గడ్డితో వేసుకున్న రిసార్ట్‌ల వంటి వాటిపై నీళ్లు చల్లి ఉంచుకోవాలి, మీ వాహనాలపై కవర్లు వేసి ఉంచాలి, పండుగ సమయంలో వాహనాలను వీలైనంత వరకు ఇంటిలోపలే ఉంచేలా చర్యలు తీసుకోవాలి. దీపావళి సామాగ్రి సమయంలో కొవ్వొత్తులను, అగరత్తులను ఉంచవద్దు. వెలిగి పేలకుండానే ఆరిపోయిన చిచ్చుబుడ్లు, బాబుల వద్దకు వెళ్లి పరిశీలించడం, మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయడం అత్యంతప్రమాదకరం.

**టపాసుల విక్రయాల దుకాణాల యజమానులు పాటించాల్సిన నిబంధనలు :** పర్యావరణానికి హాజనికరమైన టపాసులను విక్రయించరాదు. బాణాసంచా దుకాణాల వద్ద అగ్నిమాపక నియంత్రణ సాధనాలను సిద్దంగా ఉంచుకోవాలి. 18 సంవత్సరాలలోపు బాల, బాలికలతో బాణసంచా దుకాణాల వద్ద పనికి పెట్టరాదు, ప్రభుత్వ అనుమతి లేకుండా బాణసంచా విక్రయించ రాదు. బాణాసంచా దుకాణాలకు 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలుపుకునే లాగా చర్యలు తీసుకోవాలి, బాణసంచా దుకాణాలకు మధ్య 10 మీటర్లస్థలం ఉండేలా చూసుకోవాలి.

## పావగడ మున్సిపాలిటీలో అవ్యవహారం

- జిల్లా ఉన్నతాధికారులు తనిఖీ


మున్సిపాలిటీలో జరిగిన పనులను పరిశీలిస్తున్న జిల్లా మున్సిపాలిటీ ఉన్నతాధికారులు

**పావగడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

పావగడ మున్సిపాలిటీలో దాదాపు కొన్ని లక్షల రూపాయల అవ్యవహారం జరిగిందని నామిని కౌన్సిలర్లు మున్సిపాలిటీ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం మున్సిపల్‌పిడి అంజినప్ప, ఏఇఇ బిఆర్ ప్రకాష్, పావగడ పట్టణంలోని పనులను పరిశీలించారు. మున్సిపల్ వ్యర్థాల తొలగింపు యూనిట్‌లో కళ్యాణ అభివృద్ధి, డ్రిప్ అలవర్చడం, నూతన బస్టాండ్‌లో పార్క్ అభివృద్ధి, మీనా నర్సింగ్ హోం ముందు డేక్, స్లాబ్ నిర్మాణం, నడిపన్న దేవస్థానం దగ్గర నుంచి ఎమ్మార్ లే ఔట్‌కు పైప్‌లైన్ నిర్మాణం, వార్డులో పార్కుల అభివృద్ధి తదితర పనులను అధికారులు పరిశీలించారు. 20వ వార్డులో పార్కు డెవలప్‌మెంట్‌తో బిల్లు చేశారని, అక్కడ పార్కు లేక పోవడం అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అవ్యవహారానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని నామిని కౌన్సిలర్ లోకేష్ దేవరాజ్, రవి, ప్రసన్నకుమార్‌లు డిమాండ్ చేశారు.

## పత్తిరైతులకు మద్దతు ధర

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్


మాట్లాడుతున్న జేసీ కేతన్‌గార్గ్

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**

2022-23 సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం రైతుల నుంచి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు నిర్ణఇంచడం జరిగిందని, నోటిఫైడ్ చేసిన జిన్నింగ్ మిల్లులలో సిసిఐ వారు పత్తి కొనుగోలు చేస్తారని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. నాణ్యతను బట్టి పత్తి క్వింటాళ్లకు కనీస మద్దతు ధర 6,380 రూపాయలు లభించడం జరుగుతుందని, ఇందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని దికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జెసి కార్యాలయంలో పత్తి పంటకు మద్దతు ధర విషయమై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. సిసిఐ వారికి పత్తి అమ్మదలచిన రైతులు రైతుకు సంబంధించి ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకంకాపీ, రైతు బ్యాంకు పాస్‌పుస్తకం ఒకటి రెండువ పేజీలను, రైతు కుటుంబ సభ్యులు ఒకవేళ పత్తిని తీసుకొస్తే వారి రేషన్‌కార్డు కాపీలను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, మార్కెటింగ్ శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారిలో ఆదర్శ ఎరువుల దుకాణం ప్రారంభం


నూతన ఎరువుల దుకాణం ప్రారంభిస్తున్న వ్యవసాయ పరికరాల విక్రయసంఘం అధ్యక్షుడు జి.ఐనాథ్‌రెడ్డి

**బళ్లారి, అక్టోబర్ 19, ప్రభాతవార్త ;** కేంద్ర ప్రభుత్వపు ప్రధానమంత్రి సమృద్ధి యోజన కింద కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎరువుల కంపెనీ సంయుక్తాధ్వర్యం లో నగరంలోని శ్రీకృష్ణ ట్రేడింగ్ కంపెనీ ఎరువుల దుకాణంలో నూతన మోడల్ ఫర్టిలైజర్ షాపును (ఎంఎఫ్ఆర్ఎస్)ను వ్యవసాయ పరికరాల విక్రయ సంఘం అధ్యక్షుడు జి.ఐనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంలో సదరు యోజన గురించి రైతులకు వివరించి చెప్పారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఏరియా మార్కెటింగ్ మేనేజర్ ఎల్‌వి రమణారెడ్డి, ఈ యోజన కింద కోరమాండల్ కంపెనీ తరపున రైతులకు లభించే మట్టి సాంద్రత పరీక్షలు, పంటలకు అవసరమైన పోషకాంశాల నిర్వహణ, ఇతర ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేనేజర్ శశిధర్, ఏరియా సేల్స్ మేనేజర్ రమేష్, ఎరువుల దుకాణాల వ్యాపారులు, రైతులు, కోరమాండల్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారమదంతోనే మంత్రి శ్రీరాములు సిద్ధరామయ్యపై మాట్లాడుతున్నారు

- రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగేంద్ర

**బళ్లారి, అక్టోబర్19, ప్రభాతవార్త ;** కర్ణాటకలో ఉత్తమపాలన అందించిన ముఖ్యమంత్రుల్లో మాజీ సీఎం సిద్ధరామయ్య అని, అభినవదేవరాజు అరసుగా ప్రజలతో కొనియాడుతున్న మాజీ సీఎం సిద్ధరామయ్య పట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీరాములు నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని, వచ్చే ఎన్నికల్లో శ్రీరాములను ఇంటికి పంపుతారని బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర ఆరోపించారు. నగరంలో పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన 'భారత్ జోడో పాదయాత్ర'లో భాగంగా బళ్లారిలో జరిగిన రాహుల్‌గాంధీ బృహత్ సమావేశం విజయవంతమయ్యిందని, ఊహించిన దానికంటే లక్షల సంఖ్యలో వివిధ జిల్లాల నుంచి కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారని, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపినట్లయ్యిందని పేర్కొన్నారు. మంత్రి శ్రీరాములుకు అధికారమదం ఎక్కువయ్యిందని, అందుకే పత్రికలతో, మీడియాతో కాంగ్రెస్ పార్టీని, నాయకులను హద్దుమీరిన పదజాలంతో వ్యాఖ్యలు చేస్తున్నారని, అధికారం ఉంది కదా అని దర్పం చూపితే అందుకు గుణపాఠం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చెబుతారన్నారు. పత్రికాగోష్టిలో మంత్రి శ్రీరాములు అటువంటి వ్యాఖ్యలు చేయరాదని తెలిపిన ఆయన సిద్ధరామయ్య సీఎంగా ఐదు సంవత్సరాలపాటు ఉత్తమ పాలన అందించారని, ఆయన జారీలోకి తెచ్చిన యోజనల ద్వారా ప్రజలు ఎంతగానో లబ్ధి పొందుతున్నారని, అటువంటి మహావ్యక్తిని 'జోకర్' అని శ్రీరాములు సంబోధించడం సరికాదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని చెప్పారు. రాహుల్ సభ అనంతరం మున్సిపల్ కాలేజీ మైదానంలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి మున్సిపల్ గ్రౌండ్‌లో చెత్తా చెదారం తొలగించే చర్య చేపట్టడం ద్వారా వారి అక్కసును తెలిసేలా చేసిందని, ఇంతకన్నా ఇంకేముందని చెప్పారు. మున్సిపల్ కాలేజీ మైదానాన్ని శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారని, ఆదివారం సెలవుదినం అయినందున సోమవారం వచ్చి వారంతా శుభ్రం చేయాల్సి ఉన్నదని, అయితే కాంగ్రెస్ మీద ప్రజల్లో వ్యతిరేక భావన కలిగించేలా మైదానంలో చెత్తను తొలగించే కార్యక్రమం బీజేపీవారు చేపట్టడం వారి అవివేకతనానికి నిదర్శమని పేర్కొన్నారు. సమావేశం కొరకు మైదానానికి రూ.10 లక్షలు వెచ్చించాలని, ముందుగా తెలిపినా మైదానంలో క్రీడలు ఆడేందుకు తమకు ఇబ్బందిగా ఉంటుందని సమావేశం ముగిశాక తమకు మైదానం శుభ్రంగా చదును చేసి ఇవ్వాలని క్రీడాకారులు తెలపడంతో అందుకు అంగీకరించి రూ.15 లక్షలు వెచ్చించి మైదానాన్ని శుభ్రంగా చేసివ్వడం జరిగిందని, ఇది బీజేపీ వారికి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. అన్ని అనుమతులతోనే తాము రాహుల్‌సభ నిర్వహించినట్లు తెలిపిన ఆయన ఫోటో షో కోసం ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డిలు చీపుర్లు చేతపట్టి చెత్త ఊడ్చే చర్యకు దిగారని విమర్శించారు. ఈ సందర్భంలో నగర మేయర్ రాజేశ్వరి, నాయకులు రావూరు సునీల్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ పదాధికారులు పాల్గొన్నారు.

## ఉరవకొండ ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్‌కు గుత్తి ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు

-ఉత్తర్వులు వెలువరించిన జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి


ఉరవకొండ ఎంపీడీఓ యం.డి. అమృత్‌రాజ్

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఉరవకొండ ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్‌కు గుత్తి ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె.భాస్కర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు వెలువరించారు. ప్రస్తుతం గుత్తి మండలానికి ఈఓఆర్‌డీ వి.శివాజీరెడ్డి పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో ఉరవకొండ ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్‌కు బాధ్యతలు అప్పగించడంతో ఆయన వారంలో మూడు రోజులు ఉరవకొండలో, మిగిలిన మూడు రోజులు గుత్తిలో ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు.

## మల్లికార్జునను బెంగుళూరు వెళ్లి పరామర్శించిన గోనుగుంట్ల


మల్లికార్జునను పరామర్శిస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**

ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం కాటమకుంట గ్రామానికి చెందిన మల్లికార్జున అనారోగ్యంతో బెంగుళూరులోని ఎస్‌టి జాన్స్ హాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపినేత ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆసుపత్రికి వెళ్లి మల్లికార్జునను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వైద్య చికిత్సలపై ఆరాతీశారు. అనంతరం మల్లికార్జునకు దైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

## కాంగ్రెస్ చీఫ్‌గా మల్లికార్జునఖర్గే

- బళ్లారిలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు


బళ్లారిలో ఎమ్మెల్యే నాగేంద్ర నేతృత్వంలో సంబరాలు జరుపుకుంటున్నప్పటి దృశ్యం

**బళ్లారి, అక్టోబర్ 19, ప్రభాతవార్త ;** ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల్లో మల్లికార్జునఖర్గే అత్యధిక ఓట్లతో గెలుపొందడం ద్వారా కాంగ్రెస్ చీఫ్‌గా ఎన్నికైన నేపథ్యంలో నగరంలో బుధవారంనాడు కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్‌కు చెందిన పదాధికారులు, నాయకులు వందలాది మంది కార్యకర్తలు స్థానిక రాయల సర్కిల్‌లో బాణసంచా పేల్చి పరస్పరం స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహంతో జరుపుకున్నారు. ఖర్గే పరంగా జేజేలు పలికారు. రూరల్ ఎమ్మెల్యే నాగేంద్ర మాట్లాడుతూ సీనియర్ నాయకుడు, పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జునఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడిగా నియామకంకావడం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపినట్లయ్యిందని, కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు ఖర్గే కాంగ్రెస్ కొత్త చీఫ్‌గా గెలుపొందడం తమకు నూతనోత్తేజం కలిగినట్లయ్యిందని, కళ్యాణ కర్ణాటకకు ఆర్టికల్371 జారీలోకి తీసుకురావడం ద్వారా ఖర్గే ఈ ప్రాంతం ప్రజలకు ఎంతోమేలు చేశారన్నారు. కలబుర్గిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించిన అభివృద్ధి యోధుడు ఖర్గే గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలిష్టమవుతుందని, ఆయన ఎన్నికతో పార్టీకి, తమకు నవచైతన్యం తెచ్చినట్లయ్యిందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్‌రఫిక్, నాయకులు ఎ.మానయ్య, బి.రాంప్రసాద్, అసుండి నాగరాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల, కేపీసీసీ మీడియా ఇన్‌చార్జి వెంకటేష్‌హెగడే, వన్నూరప్ప, కార్పొరేటర్లు నందీశ్, విక్కీ తదితర వందలాది మంది పాల్గొన్నారు.

## సత్యసాయి అవతార ప్రకటన చేసింది ఉరవకొండలోనే..!

-భగవాన్ 'సత్యసాయి'కు ఉరవకొండతో విడదీయరాని బంధం-నేడు శ్రీ సత్యసాయి అవతార ప్రకటన దినోత్సవం సందర్భంగా రథోత్సవం


బాబా ధ్యానం చేసిన రాతిగుండువద్ద బాల సాయిబాబా విగ్రహంను ప్రతీష్టించిన దృశ్యం


బాబా విద్యాభ్యాసం చేసిన శ్రీకరిబసవస్వామి బోర్డు ఉన్నత పాఠశాల

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ప్రపంచానికి ప్రేమ తత్వాలను బోధిస్తూ ప్రసిద్ధి చెందిన సత్యసాయిబాబా తల్లిదండ్రులు పెట్టిన సత్యనారాయణరాజు పేరుతో పిలువబడి తన 14వ యేట సత్యసాయిబాబాగా ప్రకటించుకుంది ఉరవకొండలోనే. 1926 నవంబర్ 23న జిల్లాలోని పుట్టపర్తిలో పెదవెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన సత్యనారాయణరాజు దాదాపు యేదాడి పాటు తన విద్యాభ్యాసాన్ని ఉరవకొండలోని శ్రీ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్దవుండి ఆయన విద్యాభ్యాసం కొనసాగించారు. ఆసమయంలోనే మౌనం గా ఉండటం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్స్‌పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని సమాచారం. 1940 అక్టోబర్ 20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తన చేతిలోని పుస్తకాల సంచిని ఇంటిలోపలికి విసిరేసి "మాయ వీడినది, నేను సత్యనారాయణుడను కాను సత్యసాయి బాబాను నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి ఉంది, నన్ను నా భక్తులు పిలుస్తున్నా రు, నేను వెళ్తున్నానంటూ" వెళ్లి అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతిగుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం చూసి శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించేందుకు యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతిగుం దుపై ధ్యానంలో మునిగిపోయారు. భవబంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన గూర్చి ఉరవకొం డ ప్రజలకు తెలిసి భక్తులు మెల్లమెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. మానవజాతిని అసత్యంవైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించడని ప్రభోదిస్తూ తొలిసారిగా "మానస భజరే గురు చరణం" అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింప చేశారని చెబుతారు. సత్యనారాయణ రాజు అవతార ప్రకటన విషయాన్ని శేషమరాజు ద్వారా తెలుసుకున్న తల్లిదండ్రులు ఉరవకొండకు చేరుకుని బాబాను అతికష్టం మీద ఒప్పించి జన్మస్థలమైన పుట్టపర్తికి తీసుకెళ్లారు. ఆయన అక్కడ నుండి ప్రేమతత్వాన్ని చాటి దేశవిదేశాల్లో సైతం కోట్లాది మంది భక్తులను సంపాదించుకున్నారు. సత్యసాయి ఉరవకొండ నుండి వెళ్లిపోయి తాను మహాభినిష్క్రమణం పొందిన గత 2012 సంవత్సరం ఏప్రిల్ 24వ తేది వరకు ఒక్కసారి కూడా తిరిగి ఉరవకొండకు రాకపోవడం విశేషంగా చెప్పాలి. బాబా అవతార ప్రకటన గావించిన ఉరవకొండ పేరు మాత్రమే చరిత్ర పుటల్లో నిలువగా ఆయన జన్మస్థలమైన పుట్టపర్తి తరహాలో అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు. కాగా ఉరవకొండ ప్రాంతంలో అధికంగా వున్న ఆయన భక్తులు బాబా ధ్యానం చేసిన గుండుకు గుడినికట్టి బాలసాయి విగ్రహాన్ని ఏర్పాటుచేసి, ధ్యానమందిరాన్ని నిర్మించి నిత్య పూజలతోపాటు ప్రతి యేడాది జన్మదిన వేడుకలను ఆరాధనలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉరవకొండలో ఆయన నివశించిన ఇళ్లు పూర్తిగా శిధిలమైపోగా ఇటీవలే దాన్ని పునఃనిర్మించారు. నేడు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించనున్నారు.

## ప్రాంతీయ పాఠశాల విద్యా సంయుక్త సంచాలకుల సమీక్ష

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రాంతీయ పాఠశాల విద్యా సంయుక్త సంచాలకులు (కడప) బుధవారం అనంతపురంజిల్లా విద్యాశాఖధికారి కార్యాలయంని సందర్శించి పలు విషయాలపై సమీక్ష నిర్వహించారు. కోర్టు కేసులు, డిసిప్లినరీ కేసులు, ఆదర్శ పాఠశాలల కాంట్రాక్టు, ఉపాధ్యాయుల నియామకాలు, ఉపాధ్యాయుల పదోన్నతులు తదితర వాటిపై సమీక్షించారు.

## క్రమశిక్షణ తప్పినా...నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తప్పవు

కేజీబీవీ ఎస్‌వోలను హెచ్చరించిన సమగ్రశిక్ష ఏపిసి

వరుస వార్త కథనాల ప్రభావం


మాట్లాడుతున్న ఏపిసి కె.తిలక్ విద్యాసాగర్

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

కొందరు కేజీబీవీ ఎస్‌వోలు క్రమశిక్షణ తప్పి తనిఖీలకు వచ్చిన అధికారులకు, వార్తలు వ్రాసిన, ఫోటోలు తీసిన విలేఖర్లను బెదిరించడంపై ఈనెల 19వ తేదీ వార్త దినపత్రికలో కేజీబీవీ తనిఖీలకు వెళ్ళిన అధికారులకు బెదిరింపులు...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. అదే విధంగా అంతక ముందు కేజీబీవీల పర్యవేక్షణ గాలికి...! అనే శీర్షికతో కూడా కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనాలకు జిల్లా సమగ్రశిక్ష ఏపిసి కె.తిలక్ విద్యాసాగర్ బుధవారం నగర శివారు రాప్తాడు కేజీబీవీలో 62 కేజీబీవీ ఎస్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిసి మాట్లాడుతూ...ఎస్‌వోలు మీ జాబ్ చార్ట్ ప్రకారంగా ఉద్యోగం చేయాలని, క్రమశిక్షణ తప్పినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఫేషియల్ యాప్‌లో కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు అంతా రిజిస్ట్రేషన్ చేసుకొని యాప్ ద్వారానే అటెండెన్స్ వేయాలన్నారు. విధులకు మూడు రోజులు ఆలస్యంగా వస్తే ఒక ఆఫ్ సిఎల్‌తో పాటు జీతం కూడా కట్ అవుతోందన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించి అటెండెన్స్ మార్క్ చేసుకోవాలన్నారు. సరుకులు ఇవ్వడంలోనూ, మెనూ అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని ఆషామాషీగా తీసుకోవద్దన్నారు. జాబ్ చార్ట్ ప్రకారంగా సమగ్రశిక్ష సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ కేజీబీవీలను తనిఖీ చేసి అక్కడ రైస్, ఆయిల్, ఎగ్, కందిపప్పు, మిరపప్పు లాంటి ఐదు రకాలు పరిశీలించవచ్చునన్నారు. ఇందులో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గమని, తప్పు మీవైపు పెట్టుకొని ఇతరులపై అనవసరమైన ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదన్నారు. మీరు మీ ఉద్యోగం కరెక్ట్‌గా జాబ్ చార్ట్ ప్రకారంగా చేస్తే చాలన్నారు. అధికారులు తనిఖీలకు వస్తారని, రికార్డులు అప్‌డేట్ చేసుకోవాలని, తనిఖీలకు వచ్చినప్పుడు కొలతల మిషన్లు సరిగ్గా పని చేయలేదని చెబితే సహించేది లేదన్నారు. అలాంటి సమస్య ఉంటే ముందుగానే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పిల్లలు ఫిర్యాదు చేస్తే ఒకటి రెండు రోజుల్లో విచారణ చేసి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు తప్పు చేసిన 12 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామని, ఇందులో ఎలాంటి ప్రలోభాలు ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ స్కూల్ టైంలో స్కూల్లోనే ఉండాలని, సమాజంతో పాటు అందరూ మనల్ని గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కేజీబీవీలు అప్‌గ్రేడ్ అవుతున్నాయని, నఈ ఎడాది 25 అప్‌గ్రేడ్ అయ్యాయని, త్వరలో 27 కేజీబీవీలు అప్‌గ్రేడ్ అవుతాయన్నారు. మీ జాబ్ చార్ట్‌ను మీకు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. మనపై ఆరోపణలు చేయవద్దులని ఇతరులకు చేప్పే హక్కు మనకు లేదన్నారు. అది మంచి పద్ధతి కూడా కాదన్నారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వద్దని, మీరు బాగా పనిచేస్తేనే మీరు బాగుంటారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. నవంబర్ 20వ తేదీ నుంచి అకడమిక్‌పై దృష్టి పెడుతామన్నారు. ఎస్‌వోలు ప్రతి రోజు ఒక క్లాస్ తీసుకోవాలన్నారు. అందరూ అలెర్ట్‌గా ఉండాలని, మూమెంట్ రిజిస్ట్రార్ పాటించాలని, తనిఖీ రిజిస్ట్రార్ కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఎఫ్ఏ-1 పరీక్షలు నవంబర్ 2 నుంచి ప్రారంభం అవుతున్నాయని, అందువలన సిలబస్ త్వరగా పూర్తి చేయాలన్నారు. గత పదో తరగతి ఫలితాల్లో అనంతపురం జిల్లా 13వ స్థానంలో ఉందని, నిజాయితీగా పరీక్షలు జరగడంతోనే ఆ స్థానం వచ్చిందని, అందువలన ఇప్పటి నుంచే చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎస్‌వోలు కేజీబీవీని నిరంతరం పర్యవేక్షించాలని, క్రమశిక్షణ తప్పితే చర్యలుంటాయని, మీ సిబ్బందిని మీ కంట్రోల్‌లో పెట్టుకోవాలన్నారు. సిస్టంకు అనుగుణంగా మనం పని చేయాలన్నారు. కేజీబీవీల్లో జరిగే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించాలన్నారు. అదే విధంగా ఏఎంవో హరికృష్ణ, జీసీడీవో రెబెకా మాట్లాడారు. అలాగే అసిస్టెంట్ జీసీడీవో కవిత మాట్లాడుతూ...తాను రిప్యాట్రేషన్ అవుతున్నానని, ఇప్పటి వరకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఎంవో మాధవరెడ్డి, అసిస్టెంట్ ఐఈడి రామచంద్ర,ఎస్‌వోలు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన కేజీబీవీ ఎస్‌వోలు

## పామిడిలో బస్సుల రాకపోకలను పునరుద్ధరించండి

- అనంతపురం ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కోరిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి


అనంతపురం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విన్నవిస్తున్న పిజేఆర్ ట్రస్టు సభ్యులు.

**పామిడి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పట్టణంలో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సుల రాకపోకలను పునరుద్దరించాలని పిజెఆర్ ట్రస్టు సభ్యులు సత్యనారాయణరెడ్డి, రాజారెడ్డి బుధవారం అనంతపురం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విన్నవించారు. మిడ్‌పెన్నార్ నుండి పెన్నానదికి భారీగా నీలిని విడుదల చేయటం కారణంగా నీటి ప్రవాహానికి పామిడి-కల్లూరు మధ్యనున్న పెన్నానది రోడ్డు ధ్వంసం కావటంతో గత రెండు నెలలుగా ఆర్టీసీ బస్సులన్నీ జాతీయరహదారిపై రాకపోకలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వివిధ డిపోల బస్సుల డ్రైవర్లు, కండక్టర్లు స్టేజీ మధ్యలో జాతీయరహదారిపై ప్రయాణికులను దింపుతుండటం కారణంగా వృద్దులు, గర్భిణీ మహిళలు, వికలాంగులు, చిన్నారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఇదేక్రమంలో వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్దిగాంచిన పామిడి వస్త్ర వ్యాపార రంగం పూర్తిగా దెబ్బతినటం బస్సుల రాకపోకలు నిలిచిపోవటం ద్వార పట్టణం నిరా మ్రనుశ్యంగా మారిపోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరదనీటి ప్రవాహానికి ధ్వంసమైన పెన్నానది రోడ్డును నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అప్పటివరకూ జాతీయరహదారిపై రాకపోకలు కొనసాగిస్తున్న అనంతపురం రీజనల్ పరిదిలోని వివిద డిపోల బస్సులను పామిడి కొత్తబస్టాండ్ వరకూ నడుపుతూ ఆర్థికంగా నష్టపోయిన పట్టణాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనావుందని వారు తెలియజేశారు. దీంతో స్పందించిన డిపో మేనేజర్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ అనుమతులు లేనిదే టపాసులు విక్రయిస్తే చర్యలు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రభుత్వ అనుమతులు లేనిదే టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవని స్థానిక త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక రంగస్వామినగర్, 5వ రోడ్డు, 6వ రోడ్డు,మిత్ర సర్కిల్, తదితర ప్రాంతాల్లోని కిరాణా, ఇతర దుకాణాలలో తనిఖీలు చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా టపాసులు నిల్వ చేయడం, విక్రయించడం చేస్తేచర్యలు తప్పవని సూచించారు. త్రీ టౌన్ సిఐతోపాటు ఎస్సై రంగడు యాదవ్, సిబ్బంది తనిఖీలలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**డ్రైనేజీ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల**


శిలాఫలకాన్ని ఆవిష్కరించి డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల

**ధర్మవరం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని జర్నలిస్టు కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్‌లింగం నిర్మల పేర్కొన్నారు. రూ.17 లక్షలతో ఏర్పాటు చేసిన డ్రైనేజి పనులను వైస్ చైర్‌పర్సన్లు భాగ్యలక్ష్మి, 29వ వార్డు కౌన్సిలర్ భర్త కోటి బాలిరెడ్డితో కలసి ఆమె బుధవారం ప్రారంభించారు. పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆమె గునపం, గడ్డపారతో పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ గతంలో ఈ కాలనీకి అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ వచ్చిన దాఖలాలు లేవని, ఇప్పుడు తాము కాలనీకి రూ.17 లక్షలతో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కాలనీలో తాగునీటి వ్యవస్థను రూ.14 లక్షలతో మెరుగుపరచినట్లు తెలిపారు. ఇప్పటికే వీధిలైట్లు ఏర్పాటు చేశామని, సిసి రోడ్లును కూడా త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. తమ కాలనీకి తగిన సౌకర్యాలు కల్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మలతో పాటు వైస్ చైర్ పర్సన్లు భాగ్యలక్ష్మి పాత్రికేయులు ధన్యవాదాలు తెలిపారు.

## వాగులో పడి మహిళ మృతి


వాగులో పడి మృతిచెందిన వసంతమ్మ

**బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పొలం వద్దకు వెళుతున్న మహిళ వాగు దాటుతూ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందింది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వేల్పుమడుగు గ్రామానికి చెందిన దేవరపల్లి చెన్నారెడ్డి భార్య వసంతమ్మ(53) బుధవారం ఉదయం పొలంవద్దకు తుమ్మల రోడ్డు వైపు వున్న చిత్రావతి నదికి పొయ్యే వాగు దాటుతోంది. వాగు దాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి వాగులో పడింది. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతిచెందింది. విషయాన్ని అక్కడే వున్న చాకలి నారాయణస్వామి భార్య యల్లమ్మ గ్రామంలోకి ఫోన్‌చేసి తెలిపింది. గ్రామస్థులు వచ్చి వాగులో గాలించగా ముళ్లపొదలలో ఇరుక్కుపోయి వున్నట్లు గుర్తించి బయటకు తీశారు. విషయాన్ని పోలీసులకు తెలపగా వారు వచ్చి వివరాలు సేకరించి మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నట్లు తెలిపారు.

## చెరువు మరువలో గుర్తు తెలియని శవం

**అమరాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**


చెరువు మరులో గుర్తు తెలియని శవం లభ్యం

: అమరాపురం చెరువులో మరువ పారుతున్న వంక సమీపంలో గుర్తు తెలియని శవం ఉన్నట్లు చూపిన ప్రజలు పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. తక్షణం ఎస్ఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. శవం మూడు నాలుగు రోజులు క్రితమే బహిర్భూమికి వెళ్లి కాలు జారీ పడినట్లుగా అనావాళ్లు ఉన్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. అయితే శవం బయటకు తీసి సంఘటన స్థలంలోనే పరీక్షలు నిర్వహించారు. గుర్తు తెలియని శవంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మద్దనకుంటలో గంగ పూజ


గంగా పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, అక్టోబర 19 ప్రభాతవార్త :** మండల పరిధిలో మద్దనకుంట గ్రామ చెరువు మరువ పారడం ద్వారా చెరువులో గ్రామ ప్రజలు , మహిళలు భక్తి శ్రద్దలతో ప్రవహిస్తున్న గంగ జలంలో పసుపు కుంకుమ టెంకాయలు కొట్టి గంగా మాతకు పూజలు నిర్వహించారు. మద్దనకుంట చెరువు ఉన్నప్పటికి నుంచి ఇప్పటి వరకు మరువ పారలేదని.. తొలిసారిగా మరువ పారడం ద్వారా గ్రామ ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పశువులకు వాక్సినేషన్


పశువులకు వైద్యం చేస్తున్న దృశ్యం

**అమరావురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** వాతావరణ పరిస్థితుల ప్రభావంతో మూగ జీవాలకు వ్యాధులు సోకి మృతి చెందుతాయి. మూగ జీవాల సంరక్షణ ఆరోగ్యం కొరకు పశువైద్యాధికారులు పశువులకు, ఎద్దులకు, ఆవులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గోపాలమిత్ర రంగనాథ్, కార్యాలయ సబార్డినేటర్ పశువైద్యశాల సిబ్బంది గంగాధర్, వెటర్నరీ అసిస్టెంట్లు సింధురాలు కలిసి పశువులకు వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా ఆలుపదపల్లి నందు 45 ముగ జీవాలకు, కనకనపల్లి గ్రామానికి చెందిన పశువులకు వాక్సినేషన్ వేశారు. ఏలాంటి వ్యాధులు భారీ పడకుండా పశువులు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే వ్యాక్సిన్‌లు వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం


ఆటల పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 19( ప్రభాత వార్త :** మండల కేంద్రం అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం నందు బుధవారం మండల స్థాయి ఆటల పోటీలను ప్రధానోపాధ్యాకులు నాగేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వలస ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. అమరా పురం ప్రధానోపాధ్యాయులు నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదవులతోపాటు ఆటల పోటీలు నిర్వహించి వారిలో శారీక, ఆరోగ్యంగా ధృత్వాన్ని పెంచాలన్న లక్ష్యంతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల పిడిలు పాల్గొన్నారు. కస్తూర్బా, మోడల్ స్కూల విద్యార్థులు పాల్గొని నైపుణ్యతను చాటుకున్నారు.

## బీజేపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా దాడులు చేస్తే సహించం..!

**-ప్రజా సమస్యలు పరిష్కరించమంటే నీచ రాజకీయాలు సిగ్గుచేటు**

**-విలేఖరుల సమావేశంలో బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా అధికార వైసీపీ నాయకులు కొందరు దాడులకు తెగబడుతున్నారని వారికి సరైన బుద్ధి చెబుతామని బీజేపీ ఉరవకొండ అసెంబ్లీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మాదినేని లక్ష్మీనారాయణతో కలిసి మాట్లాడారు. బీజేపీ, బీజేవైఎం నాయకులను, యువతను వివిధ కారణాలతో ఇబ్బందులకు గురి చేస్తూ చివరకు కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని వాపోయారు. అధికారులు ఒత్తిడులకు తలొగ్గి రికార్డులను తారుమారు చేస్తూ అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నారని మండిపడ్డారు. పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడుల విషయమై త్వరలోనే ఎస్పీ, డీజీపీలను కలిసి వివరించడంతోపాటు కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళతామని ఎవరూ భయపడవద్దని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. రైతులు పూర్తిగా నష్టపోయారని అయితే ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను విస్మరించిందని పంటనష్టాన్ని అంచనా కూడా వేయడం లేదన్నారు. మోపిడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌వద్దగల బీసీ కాలనీలో గత 3 నెలలుగా నీరు కాలువలై పారుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. అధిక వర్షాలవల్ల నష్టపోయిన వేరుశెనగ, మిరప, కంది, ఉల్లి, టమోట, రైతులకు ఎకరాలకు 20వేల రూపాయల వంతున నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ ఆచారి, ఉపాధ్యక్షుడు మాలపాటి హరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి సిద్దప్ప, సోషల్ మీడియా పార్లమెంట్ ఇంచార్జ్ బాలకృష్ణ, సీనియర్ నాయకులు వెంకటేష్, విజయ్‌మోహన్, నాయక్, రామ్ ఆధిత్య తదితరులు పాల్గొన్నారు.

## మధూడి సచివాలయం సందర్శన తహాశీల్దారు


మధూడి సచివాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న తహాశీల్దారు

**అగళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మధూడిసచివాలయాన్ని తహాశీల్దారు జీలాని, ఆర్ఐ విఆర్‌ఓలు నరసింహామూర్తిలతో కలిసి సందర్శించారు. గ్రామ సర్పంచు శివన్న, ఎంపిటిసిలతో మాట్లాడి ఆ గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాలు, రేషన్‌కార్డు దారులకు అర్హులైన వారి నుంచి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ సమస్యలు ఏ మున్నా తమ దృష్టికి తీసుకొస్తే అర్హత ఉన్న వారికి న్యాయం చేస్తానని తహాశీల్దారు జీలాని తెలిపారు.

## లేబర్ ఇన్సురెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**అగళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులు తప్పా కూలీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు లేబర్ ఇన్సురెన్స్‌ను సద్వినియోగం చేసుకోవచ్చని ఏపిఓ శివన్న, ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఏడాదికి 22 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ఇది వర్తిస్తుందన్నారు. 110 రూపాయలను చెల్లించిన వారు ఐదు సంవత్సరాలపాటు ఇన్సురెన్స్ ప్రీమియం వర్తిస్తుందని 18 నుంచి 55 సంవత్సరాలు ఉన్న వారికి ఇది వర్తిస్తుందన్నారు. ఈ పథకంలో చేరాలంటే రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జెరాక్స్‌తోపాటు బ్యాంకు చలానాను జతచేసి లేబర్ ఆఫీసులో ఇవ్వాలన్నారు. ఇందులో ఉన్న పాలసీ దారుడు సహజంగా మరణిస్తే 1.30లక్షలు, ప్రమాద వశాత్తు మరణిస్తే రూ.6లక్షల వర్తిస్తాయన్నారు. ఈ ఇన్సురెన్స్ పథకంలో చేరిన వారికి వివాహం కాని మహిళకు, ఆ కుటుంబంలో 30వేలు, రెండు ప్రసవాలకు 30వేల ప్రకారం అందిస్తారని తెలిపారు. ప్రమాదంలో 50 శాతం వైకల్యం చెందితే 2.50 లక్షలు, 100 శాతం వైకల్యం చెందితే 5లక్షలు చేరుతాయని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఊట నీరు బీసీ కాలనీలోకి రాకుండా చర్యలు చేపట్టండి

**-కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిను విన్నవించిన మోపిడి సర్పంచ్ సిద్దప్ప**


జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికు వినతిపత్రం అందిస్తున్న మోపిడి సర్పంచ్ సిద్దప్ప

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** గ్రామ సమీపంలోగల 400/200 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ఊట నీరు గ్రామంలోని బీసీ కాలనీలోకి వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నీరు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికు మండల పరిధిలోని మోపిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ సిద్దప్ప విన్నవించారు. కలెక్టర్‌ను బుధవారం మధ్యాన్నం పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద కలిసిన సర్పంచ్ ఈ మేరకు సమస్యను వివరించి వినతిపత్రం అందించారు. సబ్ స్టేషన్‌లోని ఊటనీరు బయటకు పంపేందుకు సంబంధిత సబ్ స్టేషన్ అధికారులు ప్రత్యేక డ్రైన్ ఏర్పాటు చేసుకోకుండా ఒక తూము ద్వారా బయటకు పంపుతుండటంతో నీరు మొత్తం బీసీ కాలనీలోకి చేరుతోందని దీంతో ప్రజలు చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ పంచాయతీ ద్వారా సబ్ స్టేషన్ అధికారులను నోటీసు ఇవ్వాలని సూచించారు. రెండు రోజుల్లో ప్రత్యేక డ్రైన్ ఏర్పాటు చేసుకోవాలని సంబంధితశాఖ అధికారులకు ఆదేశించారు.

## ప్రతి చేనేత కుటుంబానికి రూ.10వేల సాయం అందించాలి


విలేఖరులతో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** భారీ వర్షాలకు మగ్గం గుంతల్లో నీరుచేరి నష్టపోయిన ప్రతి చేనేత కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించి నెలరోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సంపత్‌కుమార్, సీనియర్ నాయకులు కె.ఆంజినేయులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఇందిరానగర్, చౌడేశ్వరి కాలనీ, లక్ష్మీనరసింహా కాలనీల్లో భారీ వర్షాలకు నీట మునిగిన మగ్గాలను బుధవారం వారు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం సీఐటీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మగ్గం గుంతల్లో నీరు ఉబికి వస్తుండటంతో మగ్గం నేయలేక ముడి సరుకులు, మగ్గం పరికరాలు దెబ్బతిని రెక్కాడితేగాని డొక్కాడని పేద చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత చేనేత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక చేనేత నాయకులు బాబు, మోహన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, కార్యదర్శి బాలరంగయ్య, చేనేత కార్మికులు వెంకటేశులు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రతికున్న మహిళను చంపేసి పింఛన్‌కు దూరం చేశారు..!

**-ఏడాది కాలంగా పింఛన్‌కై ఎదురుచూస్తున్న వితంతు మహిళ**

**-థర్డ్ పార్టీ వెరిఫికేషన్‌లో మరణించినట్లు ధృవీకరించడమే కారణం**

**-ఎంపీడీఓ లేఖ రాసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీఆర్‌డీఏ అధికారులు**


పింఛన్ పుస్తకాన్ని చూపిస్తున్న బాధిత వితంతు మహిళ కాపు లీలావతి

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** బ్రతికున్న మహిళను అధికారిక రికార్డుల్లో చనిపోయినట్లు ధృవీకరించడంతో సదరు వితంతు మహిళకు పింఛన్ అందక ఇబ్బందులు పడుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని నెరమెట్ల గ్రామానికి చెందిన వితంతు మహిళ కాపు లీలావతి తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని గత ఏడాది డిసెంబర్‌లో దరఖాస్తు చేసుకొంది. దీంతో ఆమెకు కొత్తగా పింఛన్ మంజూరు చేయగా 2022 ఆగస్టు నెల పింఛన్ల జాబితాలో ఆమె పేరు నమోదు కావాల్సి ఉండగా అధికారుల తప్పిదం కారణంగా నమోదు కాలేదు. జూన్ నెలలో జరిగిన థర్డ్ పార్టీ వెరిఫికేషన్ (స్పెషల్ ఆఫీసర్) సమయంలో ఆమె మరణించినట్లు తప్పుగా ధృవీకరించడంతో ఆమెకు పింఛన్ దక్కకుండా పోయింది. పింఛన్ ఐడీ 11200134091 సైతం జనరేట్ అయిన తరువాత ఒక తనిఖీ అధికారి చేసిన తప్పు కారణంగా ఆమె ప్రభుత్వ రికార్డుల్లో మరణించినట్లు నమోదు కాబడి పింఛన్ పొందలేకపోతోంది. దీంతో నాటి నుండి నేటి వరకు ఆమె పింఛన్ కోసం ఎదురుచూస్తూనే ఉంది. బాధితురాలి విజ్ఞాపనతో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ క్షేత్రస్థాయి పరిశీలన చేసి పింఛన్ పునరుద్దరించాలని, ఆమె జీవించే ఉన్నారని ఎంపీడీఓకు నివేదిక అందించినట్లు సమాచారం. దీంతో ఎంపీడీఓ ఆమె పింఛన్ పునరుద్ధరించాలని ఆగస్టు నెలలోనే డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌కు లేఖ రాసినా నేటికీ స్పందించకపోవడం విశేషంగా చెప్పాలి. డీఆర్‌డీఏ అధికారులు ఇప్పటికైనా కాపు లీలావతికు న్యాయం చేయడానికి చొరవ చూపుతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

**మరో ఇద్దరు కూడా చనిపోయినట్లు తప్పుగా ధృవీకరణ:** కాపు లీలావతి తరహాలోనే మండలంలోని షేక్షానుపల్లి గ్రామానికి చెందిన వృద్ధాప్య పింఛన్‌దారు (ఐడీ: 112635114) గుజ్జుల తిప్పన్న, అదే గ్రామానికి చెందిన వికలాంగ పింఛన్‌దారు (ఐడీ: 11200161431) బలుకు హేమలత కూడా బ్రతికుండగానే చనిపోయారని తప్పుగా ధృవీకరించడంతో అన్ని అర్హతలుండి కూడా వారు పింఛన్‌కు ప్రభుత్వం అందించే ఇతరత్రా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందడంలేదని సమాచారం. ఇంత పెద్ద తప్పును సరి చేయాల్సిన డీఆర్‌డీఏ అధికారులు వారిని తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

## వై.యస్.ఆర్ సంపూర్ణ పోషణ యాప్‌ను పకడ్బందీగా నిర్వహించండి

**-ఐసీడీఎస్ ఇంచార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ డా॥బి.ఎన్.శ్రీదేవి**

**-ఉరవకొండ ప్రాజెక్టులో 216 మందికి మొబైల్ ఫోన్ల పంపిణీ**


కొత్త స్మార్ట్ మొబైళ్లను అందిస్తున్న ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాత వార్త :** గర్భవతులు, బాలింతలతోపాటు 3 నుండి 6 సంవత్సరాలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం లో అందించే సేవలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వై.యస్.ఆర్ సంపూర్ణ పోషణ యాప్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇంచార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్, ఉరవకొండ సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి సూచించారు. పట్టణంలోని స్థానిక ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం ఆమె ప్రాజెక్టుపరిధిలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాలకు చెందిన 216 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భండా పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు, శిశువుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమలులోవున్న వై.యస్.ఆర్ అమృత హస్తం, మధ్యాన్న భోజన పథకం, బాలామృతం, వై.యస్.ఆర్ బాలసంజీవికు అదనంగా వై.యస్.ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతిరోజూ వివరాలను కచ్చితంగా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. సూపర్‌వైజర్లు రాజమ్మ, ఉమారాణి, తిరుపాల్‌బాయి, విజయకుమారి, కార్యాలయ సిబ్బంది శేఖర్, హుసేన్‌బాబా పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకుంటే వడ్డీ రేటు తక్కువ- మేనేజర్

**అగళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మహిళా సంఘ సభ్యులు అనంత ప్రగతి గ్రామీణ బ్యాంకులో రుణాలు తీసుకుంటే వడ్డీరేటు తక్కువగా ఇస్తామని మేనేజర్ వినోద్‌కుమార్ తెలిపారు. గ్రూపు సభ్యులు, లావాదేవీలు క్రమం తప్పకుండా సమావేశానికి హాజరు కావడం, కంతులు నిర్ణయించిన మేరకు కట్టడం, పొదుపు ఇవన్నీ సక్రమంగా నిర్వహించిన మహిళలకు సంఘం నుంచి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుంటే 7 శాతం వడ్డీ, 3 నుంచి 5 లక్షలు రుణాలు పొందితే 10 శాతం వడ్డీ, 5 నుంచి 10 లక్షలు తీసుకుంటే 13 శాతం వడ్డీ నిర్ణయించామని ఈ అవకాశాన్ని మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేము కింద తెలిపిన వివరాల మేరకు సక్రమంగా సంఘాల నిర్వహణ, ప్రతినెలా తప్పక కంతులు చెల్లించడం, పొదుపు చేయడం వంటివి చేస్తేనే వర్తిస్తుందని, అలా చేస్తేనే వడ్డీ అధికంగా పడుతుందని, ఇది గమనించి సంఘ సభ్యులు నడుచుకోవాలన్నారు. సంఘంలో సభ్యులకు కొత్తగా రుణాల ఇవ్వాలంటే ఆరు నెలలపాటు ఆ మహిళ చేసే పొదుపును బట్టి రుణాలను ఇస్తామని మేనేజర్ తెలిపారు.

## చెరువును పరిశీలించిన అధికారులు


చెరువును పరిశీలిస్తున్న అధికారులు

**అమరావురం, అక్టోబర్ 19 ప్రభాత వార్త :** మండల పరిధిలో శివరం చెరువులో మరువ పారడంతో బుధవారం స్థానిక వీఆర్‌వో గ్రామ కార్యదర్శి సర్పంచ్ చిత్తయ్య లు ఏఎస్ఐ రామాంజినేయులు కానిస్టేబుల్ ప్రభాకర్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు ఎస్సీ కాలనీలోకి చెరువు మరువ నీరు ప్రవహిస్తుండడంతో ఇళ్లలోకి నీరు చేరుతున్నాయని.. ఇబ్బందులకు గురి అవుతున్నాయని ప్రత్యమ్నాయం ద్వారా ఇతర ప్రాంతాలకు వరద నీరు మళ్లించాలని కోరడంతో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు జేసిబి ద్వారా కాలువలు త్రవ్విచి వరద నీరు మళ్లింపు చేశారు. రెండు చోట్ల చెరువుకు చిన్నగా గడ్డి పడినట్లు ప్రజలు తెలియజేశారు. చెరువు మరువ ప్రాంతంలో వృద్దులు, పిల్లలు యువకులు రావొద్దని ప్రజలకు ఏఎస్ఐ సూచించారు.

## రాకెట్ల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు కంటి పరీక్షలు

**-13 మందిలో దృష్టిలోపం నిర్ధారణ**

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోగల జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం డా॥వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు జరిగాయి. ఆప్తలమిక్ అధికారి జయరాములు పరీక్షలు నిర్వహించి 13 మంది విద్యార్థుల్లో దృష్టిలోపం ఉందని నిర్ధారించి 25 మందికి మందులను అందించారు. దృష్టిలోపం ఉన్నవారికి కళ్ల అద్దాలను త్వరలో ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.సి.సు ఐకన్న, రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్ స్వర్ణలత, ఏఎన్‌ఎం పుష్పావతి, సీఓ భగవాన్‌దాస్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కియా ఇండియా పచ్చదనం అభివృద్దిని ప్రోత్సహిస్తోంది

**- ఆవరణ చుట్టూ ప్లాంటేషన్ డ్రైవ్**

**- మొక్కలు నాటి పర్యవరణాన్ని పరిక్షించాలి**


మొక్కలునాటుతున్న కియా ప్రతినిధులు

**పెనుకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** కియా ఇండియా పచ్చదనం అభివృద్దిని ప్రోత్సహిస్తోందని కియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డార్ లీ పేర్కొన్నారు. మంగళవారం సికెపల్లి మండలం సుబ్బరాయన పల్లి గ్రామంలో గ్రీన్ కవర్ కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసోషియేషణ్ గ్రీనరీ డెవలప్‌మెంట్‌ను ప్రారంభించింది. ఫోరమ్ ఫర్‌రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పచ్చదనాన్ని పెంపొందించి పర్యవరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కియా పరిశ్రమ చుట్టుపక్కల గ్రామల్లో మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంపొందిస్తామన్నారు. భారతదేశ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ, లీగల్ హెచ్ఓడి యోంగిల్ మా, ఫెసిలిటీ అండ్ సేఫ్టీ అండ్ కన్‌స్ట్రక్షన్ హెచ్ఓడి సంగ్‌జే కిమ్, సర్పంచు శ్రీనాథ్, సంజప్ప, సబ్ డివిజన్ ఇంజనీర్ వేణులు హాజరయ్యారు.

## మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి

**- కేసు నమోదు చేసిన పోలీసులు**


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ

**గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మండలంలోని చాకలి ఈశ్వరమ్మ అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. బూదిలి వాండ్లపల్లి గ్రామానికి చెందిన చాకలి ఈశ్వరమ్మ (46) భర్త వెంకటరామప్ప మృతి చెందిన తర్వాత మధ్యానికి భానిసై ఇంటిలో భోజనం కూడా చేయకుండా మధ్యం సేవించేదని, అయితే 17-10-2022 తేదీన జగనన్న చేయూత డబ్బులు 18వేలు బ్యాంకు ఖాతాలో పడటంతో ఆ డబ్బులు విత్‌డ్రా చేసుకుని వచ్చి అందులో 13వేల రూపాయలు ఇంటిలో పెద్దకు మారుడికి ఇచ్చింది. మిగిలిన డబ్బులతో మంగళవారం రాత్రి వరకు అధికంగా మద్యం సేవించి భోజనం కూడా చేయకుండా వరండాలో ఉన్న మంచం మీద పడుకుని ఉందని, తెల్లవారగానే కోడలు మంజుళ నిద్రలేవకపోవడంతో అనుమానం వచ్చి భర్తను, చుట్టుపక్కల ఉన్న వారిని పిలిచి చూడగానే మృతి చెందినట్లు తెలిసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పావగడలో విశ్వ ఆరైకదారుల దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న కెవి శ్రీనివాస్

**పావగడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పావగడ తాలూకా ఆరైకదారులొక్కూట, నరేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్ఎస్‌కె రంగ మందిరంలో విశ్వ ఆరైక దారుల దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌కె సంఘం అధ్యక్షులు కెవి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తాలూకాలో దాదాపు 500 మంది దాకా వికలాంగులుంటారన్నారు. వికలాంగులకు సేవ చేయడం అంటే ఆషామాసి కాదని ఎంతో ఓపికతో కూడిన పని అని తెలిపారు. వీరికి సేవ చేయడంలో రాత్రి పగలు సరిపోతుందని ప్రభుత్వం ఆరైక దారులకు నెలకు 5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశ్వారు. నరేంద్ర ఫౌండేషణ్ ట్రెజరర్ జయప్రకాష్ మాట్లాడుతూ.. అందరం కలిసి కట్టుగా పనిచేసి ఆరైకదారుల సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అరై కదారులు తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సుధేంద్రకుమార్, ఆరైకదారుల తాలూక ఒక్కూట అధ్యక్షురాలు లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ తరగతులను పరిశీలించిన డివైఇఓ


శిక్షణ ఇస్తున్న దృశ్యం

**గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎమ్మార్సి ఆవరణంలో గల సమావేశ భవనంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ను బుధవారం పెనుకొండ డివైఇఓ రంగస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు జరుగుతున్న టీఎఆర్ఎల్ శిక్షణా తరగతులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు గణితంలో విద్యార్థులను 3 స్థాయిలుగా విభజిస్తూ వారి స్థాయి ఆధారంగా బోధించాలని ప్రతి విద్యార్థి 3వ స్థాయికి వచ్చేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషఙ చేయాలని తెలిపారు. ఇప్పుడు ఇస్తున్న టీఆర్ఎల్ శిక్షణలో భాగంగా ఉపయోగపడే విధంగా తెలుగులో ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, ప్రతి విద్యార్థికి వెయ్యివరకు వచ్చేవిధంగా చూడాలని నాలుగుచతుర్వది ప్ర క్రియలు రావాలని అలా రాని వారికి టిఎఆర్ఎల్ పూర్తి అవగాహన నేర్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి గోపాల్ నాయక్, ఉపాధ్యాయులు నరేంద్ర, చంద్రశేఖర్, రామ్‌కుమార్, సిఆర్‌పి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం నిధులు పక్కదారిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

**-ఐసీఆర్‌పీల సంఘం నాయకుల వేడుకోలు**

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఐక్యరాజ్య సమితి ద్వారా ప్రపంచ దేశాల నుంచి రైతుల సంక్షేమం దృష్ట్యా మంజూరు అవుతున్న పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం నిధులు పక్కదారి పడుతుండటంపై జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఐసీఆర్‌పీల సంఘం నాయకులు సుబ్రమణ్యంనాయక్, శేఖర్, విజయ్‌కుమార్, రమేష్ కోరారు. బుధవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరం నుండి ఉరవకొండ డివిజన్‌లో దాదాపు 32 మంది ఐసీఆర్‌పీలుగా విధులు నిర్వహిస్తూ డివిజన్‌కు మంచి గుర్తింపు తెచ్చారని అయితే ఇటీవల 2021 నుంచి వారికి అందాల్సిన గౌరవ వేతనం కూడా ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షణల పేరుతో నిధులు దుర్వినియోగం చేస్తూ అర్హులకు మోండిచేయి చూపిస్తున్నారని జెడ్‌బీఎన్‌ఎఫ్ ప్రాజెక్టులో రాజకీయ జోక్యంతో అనర్హులకు ఐసీఆర్‌పీలుగా, సీఆర్‌పీలుగాను ఎంపిక చేస్తూ నిధులను వృధా చేస్తున్నారని సదరు విషయం జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆరోపించారు. రైతులను ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేసే ప్రాజెక్టులో కూడా రాజకీయం ప్రవేశించడంతో లక్ష్యం నీరుగారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐసీఆర్‌పీలను విధుల్లోకి తీసుకొని నెలనెలా గౌరవ వేతనం అందించాలని జిల్లాస్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## చిన్న వయస్సులోనే కాటేసిన బోన్ క్యాన్సర్



బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న సతీష్

**నల్లచెరువు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఎల్లమ్మ స్వామి వీధిలో ఉంటున్న సిందోటి నంజప్ప కుమారుడు సతీష్ అను విద్యార్థికి గత ఎనిమిది నెలల నుండి బోన్ క్యాన్సర్ రావడంతో బాధపడుతున్నారు. తల్లిదం డ్రులు బసవతారకం, తిరుపతికి సిమ్స్ వైద్యం చేయించినప్పటికీ నయం కాలేదని, డబు ్బలు అంతా వృధా అయిందే తప్పా ఎటువంటి నయం కాలేదని కంటతడి పెట్టారు. స్థోమత లేకపోవడంతో రెక్కాడితే కానీ డొక్కాడని కటిక పేద కుటుంబం , కొంత మంది వైద్యులు విజయవాడలోని మణిపాల్ క్యాన్సర్ సెంటర్‌లో వైద్యం చేయిస్తే నయమవుతుందని వైద్యులు తెలపగా కడసారి ఆశగా విజయవాడకు వెల్లడానికి తగని ఆర్థిక స్తోమత లేకపోవడంట దయచేసి ప్రతి ఒక్కరూ మానవతాదృక్పతంలో ఆలోచించి వారికి తగిన సహాయం చేసి విద్యార్థి జీవితాన్ని నిలబెట్టిన వారవుతామని, సహాయం చేసే ప్రతి ఒక్కరూ విద్యార్థి ప్రాణాన్ని నిలబెడుతారని ఆ కుటుంబ వేడుకుంటూ ఆశగా ఎదురుగు చూస్తున్నారు. సహాయం చేయాలనుకునేవారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లకు తమ వంతు సహాయం చేయగలరు. సహాయం కొరకు సంప్రదించవలసిన ఫోన్‌పే నెంబర్ 8886862363.

## ఎంఎల్‌సి ఓటర్ నమోదుపై అవగాహన



ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న లక్ష్మీపతి నాయుడు

**నల్లచెరువు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం ఎంఎల్‌సి ఎన్నిక ఓటర్ నమోదుపై మండల టిడిపి నాయకుఉ లక్ష్మీపతి నాయుడు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకోవడానికి డిగ్రీ మార్క్స్ మెమో, ఓటర్ కార్డు, ఆధార్‌కార్డు తప్పనిసరి అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున నాయుడు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పంతుల చెరువుకు జలహారతి

**నల్లచెరువు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పంతులచెరువు గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి మండల పంచాయతీలలోనే అతి పెద్దదైన చెరువు పంతులచెరువుకు శ్రీ కృష్ణజలాలు నిండి పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ జలాలకు ఎంపిపి రమణారెడ్డి, వైసిపి నాయకులు జలహారతి పట్టి గంగాదేవిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లచెరువు మండలంలోని రైతుల కోరిక మేరకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి చొరవతో నియోజకవర్గంలోని అన్ని చెరువులకు హంద్రీనీవా కాలువలు అనుసంధానం చేసి రైతులు సస్యశ్యామలంగా ఉండాలని ప్రతి చెరువుకు కృష్ణా జలాలతో నింపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ జలహారతి కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, పంతులచెరువు సర్పంచ్ భర్త రమణారెడ్డి, వైసిపి నాయకులు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోలేసుధాకర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సాయిట్రస్టు ఆధ్వర్యంలో సామూహిక షష్టికార్యక్రమం

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**
అంతర్జాతీయ వయో వృద్దుల దినోత్సవంను పురస్కరించుకుని సాయిట్రస్టు ఆధ్వర యంలో ఈనెల 20వ తేది గురువారం రాజు అనంతపుంర రామచంద్ర నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి సారిగా 158 జయంటలకు సామూహిక షష్టిపూర్తి కార్యక్రమం నిర్వహిస్తున్నామని సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయి తెలిపారు. ఈ నెల 15 నుంచి 18వ వరకు తమిళనాడులోని తిరుకడయూర్ ఈ జంటలందరి పేరుతో ఉగ్రశాంతి కార్యక్రమాల, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 19వ తేది సాయంత్రం 4 గటల నుంచి గణపతి హక్షమం, నవగ్రహ హోమం, మహామృత్యుంజయ హోమం, ధన్వంతరి హోమం, ఆయుష్ హోమం జరుగుతాయని తెలిపారు. అదే విధంగా నేడు గురువారం ఉదయం 6 గంటల నుంచి 8 వరకు వివిధ పవిత్ర నదుల నుంచి తెచ్చిన జలాలతో అవభ్రుత స్నానాలు, కంకణధారణ, 8 నుంచి 9 వరకు గోపూజ, 9 నుంచి 10:30 వరకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం, సీతారాముల కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం, తిరుమలతిరుపతి దేవస్థానం నంఉచి విచ్చేసినటువంటి వేద పండితులచే ప్రత్యక్షంగా నిర్వహించబడును. 11 నుంచి 1 గంట వరకు సామూహిక షష్టి పూర్తి కార్యక్రమం 1 నుంచి 2 గటల వరకు వేద పండితులచే ఆశీర్వచనం, వివిధ పవిత్ర దేవాలయాల నుంచి విచ్చేసిన ప్రసాదాల వితరణ 2 నుంచి 3 గంటల వరకు విందు భోజనం అనంతరం 3 గంటల నుంచి 4 గంటల వరకు సామూహిక ఒడి బియ్యం, అనంతరం దంపతులకు సామాజిక బాధ్యతగా మొక్కలు పెంచుటకు వేప, రావిచెట్టుతోపాటు ఒక పండ్ల మొక్కలను అందించడంతో కార్యక్రమం పూర్తి అవుతుందని వారు తెలిపారు.

## విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ



నాసా కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఎజిఎం సుబ్బారెడ్డి నాసా కిట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఆయన తన మాటలలో ప్రకృతి యొక్క ఆవశ్యకతను పిల్లలకు తెలియజేశారు. మనం ప్రకృతిని కాపాడుకోవాలి, చెట్లను నాటాలి వాటిని రక్షించుకోవాలి లేదంటే మనం కాలుష్యం భారిన పడి కొన్ని రకాల పక్షి, జంతు సంపదను కోల్పోయి మానవ జీవితం ప్రశ్నార్థకం అవుతుందన్నారు. కాలుష్యం ఎక్కువ కావడం వల్ల శీతల ప్రాంతాలలోని మంచు కరిగి తీవ్ర విపత్తులు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, జోనల్ కోఆర్డినేటర్ తిరుమలేసు, డీన్ గంగాధర్, నాసా ఇన్‌చార్జ్ వీరనారమ్మ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ముద్దాయిలు అరెస్ట్

**ముదిగుబ్బ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని పాత ఊరులో పెద్దమ్మగుడి పూజారిగా వ్యవహరించే విషయంలో మద్దినేని కొండన్న, అతని అన్న పెద్దగంగన్న, రెండవ భార్య కుమారులు మద్దినేని సుధాకర్, రవీంద్రలకు వ్యతిరేకంగా వ్యవహరించాడని కక్షతో వారం రోజుల క్రితం కత్తులతో దాడి చేసి గాయపరిచారు. అంతేకాకుండా వ్యక్తిగత కక్షలతో తన ఇంటి పక్కనే బహిర్భూమికి వెళ్లే విషయంలో కొండన్న, రవీంద్ర కుటుంబసభ్యులను దూషించాడని మద్దినేని సుధాకర్, మద్దినేని రవీంద్ర, వారి సోదరి కళావతి, బావ ఆదినారాయణ, అతని బంధువులు అగ్రహారం గ్రామానికి చెందిన శివయ్య, గణేష్‌లు కలిసి మద్దినేని కొండన్నను హత్య చేయాలన్న ఉద్దేశ్యంతో కత్తులతో దాడి చేసి గాయపరిచారన్నారు. ఈ నెల 14న కొండన్నపై దాడి చేసి పిడిబాకుతో కొండన్నను పొడిచి అడ్డువచ్చిన కొండన్న కుమార్తె ఊర్మిళను కూడా కత్తితో పొడవడం జరిగిందన్నారు. ఆ రోజు నుండి ముద్దాయిలు పరారీలో వుండగా బుధవారం సాయంత్రం పాతఊరు శివారులో అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హేమంత్‌కుమార్ తెలిపారు.

## రాయలసీమ బహుజన రాజ్యాధికార సభకు భారీగా తరలిరండి

మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు



**అమడగూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
ఈ నెల 30న తిరుపతిలో తలపెట్టనున్న రాయలసీమ బహుజన రాజ్యాధికార సభకు భారీగా తరలిరావాలని పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ అమరావతి గోవింద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఎస్‌పి నాయకులు మండలంలోని మహమ్మదాబాద్, చిన్నగానిపల్లి, తుమ్మల, గుండువారిపల్లి గ్రామాల్లో పర్యటించి సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, నాయకుల ఖాదర్‌బాష, బాబ్జాన్, మాజీ సర్పంచులు గంగులప్ప, సూర్యనారాయణ, అక్కులప్ప, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ అశ్వత్థప్ప, ఆర్ఎంపి డాక్టర్ లక్ష్మీనారాయణ, శివశంకర్‌నాయక్, మారెప్ప, శ్రీనివాసబాబు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పై అవగాహన

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 19 ప్రబాతవార్త**



సమావేశంలో మాట్లడుతున్న ఎంపిడిఒ తేజోత్న

బుక్కరాయసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ తేజోత్స్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు జలజీవన్ మిషన్ పథకం అమలుగురించి వివరించారు.జలజీవన్ ముఖ్యఉద్దేశ్యం గ్రామస్థాయిలోప్రతి ఇంటికి తాగునీటి కొళాయి అందించాలనే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు ఈ పథకాలను అమలుచేస్తున్నారు.గ్రామ నీటి సరఫరా పారిశుద్య కమిటి ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు.ప్రజల్లో పారుశుద్యం, తాగునీరు గురించి అవగాహన తీసురావాలన్నరు.నీటి ప్రాముఖ్యతను తెలియజేయాలి.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్‌నారాయణ, ఆర్‌డబ్ల్యుయస్ ఎఈ జనార్దన్,జలజీవన్ మిషన్ కో-ఆర్డినేటర్ నరేష్,రైజిస్ యన్జీవో ప్రతినిధులు వెంకటేష్‌లు,రామకృష్ణ,రాజశేఖర్ తదితిరులు పాల్గొన్నారు.

## ప్రజలకుమెరుగైనా సేవలు అందించాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 19 ప్రభాతవార్త**
బుక్కరాయసముద్రం మండలంలో పనిచేస్తున్న వివిధశాఖల అదికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారిశ్రమన్ నారా యణ పిలుపునిచ్చారు.బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా హౌసింగ్ డిఈ మండల ప్రత్యేక అధికారి శ్రమన్నారాణ అధ్యక్షతన మండల స్థాయి అదికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధశాఖల పనితీరు గురించి చర్చించారు.అనంతరం ప్రత్యేక అధికారి మాట్లడుతు ప్రతి సోమ వారం నిర్వహించే వీడియో కాన్పరెన్స్కుకు పూర్తి స్థాయి నివేదికలతో హాజరు కావాలన్నారు. ఏ అధికారులు సమావేశానికి గైరహజరైన వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే గ్రామ స్థాయి సమస్యలు తెలుస్తాయన్నారు.అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించాలి. అదికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తేజోత్స్న, ఈఓఆర్డి దామోదరమ్మ, మండల వైద్యా దికారి, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ జనార్దన్ తోపాటు వివిధశాఖల అదికారులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన నాలుగో పట్టణ పోలీసులు



బాలికను అప్పగిస్తున్న నాలుగో పట్టణ పోలీసులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
రుద్రంపేట సర్కిల్ పరిసర ప్రాంతంలో సుమశ్రీ అనే మూడేళ్ల బాలిక తన వాళ్ల నుంచి తప్పిపోయి ఏడుస్తూ తిరుగుతోంది. దీనిని గమనించిన కానిస్టేబుల్ ఆనంద్, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో బాలికను స్టేషన్‌కు తీసుకెళ్లి ఆచూకీ కోసం బాలికను వివరాలు అడిగారు. బాలిక ఏడుస్తూ వివరాలు చెప్పలేకపోవడంతో బాలిక ఫోటోతో పరిసర ప్రాంతంలో ఉన్న హోటళ్లు, చుట్టుపక్కల కాలనీలలో బృందాలుగా పరిశీలించారు. చివరికి ఆ బాలిక విశ్వశాంతి నగర్‌కు చెందినదిగా గుర్తించారు. బాలిక అవ్వ, తాతలైన సుబ్బరాయుడు, లక్ష్మిదేవికి నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో బాలికను అప్పగించారు. అప్పిపోయిన బాలికను తమ వద్దకు చేర్చడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 24 సంవత్సరాల స్కేల్ తీసుకున్న ఉపాధ్యాయులకు తదుపరి ప్రమోషన్‌లో 6/12 స్కేలుకు అర్హులుగా ప్రకటించాలి

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
24 సంవత్సరాలు ఒకే క్యాడర్‌లో పనిచేసిన ఉపాధ్యాయులు, 24 సంవతసరఆల స్కేల్ తీసుకుంటే, తదుపరి ప్రమోషన్ పోస్టులో 6.12 స్కేల్‌కు అనర్హులు అనే నిబంధన చాలా అన్యాయమని, ఈ ఉత్తర్వులు వలన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు చాలా నష్టం జరుగుతుందని ఫ్యోర్టో గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలం, మీడియా కన్వీనర్ గరికపాటి సురేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఉపాధ్యాయుడు 24 సంవత్సరాలు ఒకే క్యాడర్‌లో ఎలాంటి ప్రమోషన్ లేకుండా పనిచేస్తే ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వడం హర్షనీయమని, అదే సందర్భంలో సదరు ఉపాధ్యాయుడు ప్రమోషన్ పొందిన తరువాత 6.12 సంవత్సరాల ఇంక్రిమెంట్లు ఇవ్వకపోవడం సరి కాదని అన్నారు. ఈ నిబంధనలు వలన టీచర్లకు ప్రమోషన్ వచ్చిన తదుపరి సర్వీస్‌లో ఆర్థిక ప్రయోజనం కోల్పోయే పరిస్థితి శోచనీయమన్నారు. కావున ఉపాధ్యాయుల ఆందోళన గుర్తించి తదుపరి పదోన్నతిలో కూడా 6/12 స్కేల్‌ను వర్తింపజేయాలని, నిబంధనలు సరళతరం చేసి టీచర్లకు న్యాయం చేయాలని ఫ్యోర్టో పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## నాడు - నేడు పనులను తనిఖీ చేసిన కమిషనర్



వార్డు శానిటరీ సెక్రటరీలతో సమావేశమైన కమీషనర్

**తాడిపత్రి అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల్లో నాడు - నేడు కింద జరుగుతున్న పనులను బుధవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్మీయా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలను ఆదేశించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డు శానిటరీ సెక్రటరీలతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 1 నుండి వారి వారి వార్డుల్లో ఫ్లెక్సీల బ్యాన్ అమలు పరచాలని ఆయన వార్డు శానిటరీ సెక్రటరీలను ఆదేశించారు.

## మీటర్‌రీడర్ వర్కర్స్ డిమాండ్లు పరిష్కరించాలి

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మీటర్ రీడర్ వర్కర్స్ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపి మీటర్ రీడర్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ట్రాన్స్‌కో ఎఇకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఉమాగౌడ్ మాట్లాడుతూ తాడిపత్రి పట్టణం, సబ్‌డివిజన్ పరిధిలో వున్న మీటర్ రీడర్ వర్కర్స్ దాదాపు 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. ఇంత వరకు వారిని రెగ్యులర్ చేయకపోగా 5 నెలల నుండి వేతనాలు పెండింగ్‌లో వున్నాయన్నారు. కాంట్రాక్ట్ విధానం కాకుండా వేతనాలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. పై డిమాండ్లను వెంటనే పరిష్కరించలేని పక్షంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి హనుమంతరెడ్డి, నాయకులు రాము, నాగరాజు, మీటర్ రీడింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు చెన్నయ్య, చౌడప్ప పాల్గొన్నారు.

## 35 కుటుంబాలు వైసిపిలోకి చేరిక



వైసిపిలో చేరిన వారితో కేతిరెడ్డి బ్రదర్స్

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
తాడిపత్రి పట్టణానికి చెందిన అంకాల్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, కొండారెడ్డి, కుమ్మర వెంకటేష్, ధర్మవరం అశోక్‌నాయుడు, రామాంజుల నాయుడుతో పాటు మరో 27 కుటుంబాల వారు టిడిపి పార్టీని వీడి బుధవారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిల సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా యువనాయకులు వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

**పుట్లూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



సమావేశమైన ఎంపిడిఒ యోగానందరెడ్డి

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ యోగానందరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి చేపట్టే పనులు గుర్తించి ప్లానింగ్ తయారు చేసుకోవడం గురించి రివ్యూ చేశారు. పండ్లతోటల పెంపకం కొరకు దరఖాస్తు చేసిన రైతులు వెంటనే గుంతలు తవ్వుకుని పనులు ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో ఎపిఒ చెన్నకేశవులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు



దుకాణాల్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

**పుట్లూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
ప్రభుత్వ అనుతులు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కడవకల్లు, ఎ.కొండాపురం గ్రామాల్లోని కిరాణ షాపులను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా టపాసులు నిల్వ చేయడం, విక్రయిచడం చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ పేర్కొన్నారు.

## నాసా కిట్ల పంపిణీ



నాసా కిట్లను పంపిణీ చేస్తున్న ఏజీఎం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
స్థానిక కమ్మభవన్ సమీపంలోని సి అండ్ ఎం బ్యాచ్‌డే స్కాలర్ క్యాంపస్‌లో 2022-23 విద్యా సంవత్సరంలో నాసా కాంటెస్ట్‌లో పాల్గొనే 35 మంది విద్యార్థినీ-విద్యార్థులకు పాఠశాల ఏజిఎం సుబ్బారెడ్డి చేతులు మీదుగా నాసా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానవ మనుగడకు శాస్త్ర సాంకేతికత ఎంతో అవసమన్నారు. సమాజ శ్రేయస్సు కు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, అకడమిక్ కోఆర్డినేటర్ రాధాకృష్ణనాయుడు, తిరుమలేష్‌రెడ్డి, డీన్‌లు శ్రీనివాస్‌రెడ్డి, సిరాజుద్దీన్, నాసా ఇన్‌చార్జ్ విద్యాసాగర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి క్రీడాపోటీలు

**అమడగూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ పాఠశాల క్రీడామైదానంలో గురువారం నుండి విదా ్యర్థులకు క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు పిడి గోపినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చిన్నగానపల్లి, జెకెపల్లి, తుమ్మల, పూలకుంటపల్లి ఆదర్శపాఠశాల, కెజిబివి పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం బాలురకు, శుక్రవారం బాలికలకు పోటీలు వుంటాయన్నారు. కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, సెటిల్‌బ్యాడ్మింటన్, యోగ, వివిధ క్రీడలు నిర్వహిస్తున్నట్లు పిడి తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఉప విద్యాధికారి శంకర్‌ప్రసాద్



**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉప విద్యాధికారి శంకర్‌ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దపొలమడ హైస్కూల్‌ను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట హైస్కూల్‌లో రిజిస్టర్, హాజరు రిజిస్టర్, విద్యార్థుల హాజరుశాతం తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సరైన పద్దతిలో విద్య బోధించాలని అనే కార్యక్రమం కింద ఉపాధ్యాయులకు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారిని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులు ఉప విద్యాధికారి శంకర్‌ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార యక్రమంలో ఎంఇఒ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మహిళ మృతి

**యల్లనూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మృతి చెందిన పుల్లమ్మ

మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన పుల్లమ్మ (66) అనే మహిళ పాటుకాటుకు గురై మృతి చెందింది. వివరాలు ఇలా వున్నాయి. పుల్లమ్మ పొలంలో గడ్డి కోస్తుండగా పాము కాటు వేసింది. దీంతో సమీప బంధువులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



అంజిబాబు (ఫైల్‌ఫోటో)

**పుట్లూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
బేల్దారి పనినిమిత్తం మండలంలోని ఎ.కొండాపురం గ్రామానికి వచ్చిన అంజిబాబు అనే వ్యక్తి కనిపించడంలేదని అతని సోదరుడు యేసు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా వున్నాయి. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన అంజిబాబు బేల్దారి పనినిమిత్తం ఈ నెల 12వతేదీన స్నేహితులతో కలిసి ఎ.కొండాపురం వచ్చి రూము అద్దెకు తీసుకుని వుంటున్నారు. 13వతేదీ సాయంత్రం రూము నుండి బయటకు వెళ్లిన అంజిబాబు తిరిగిరాలేదని అతని సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న తహశీల్దార్ మునివేలు

టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని తహాశీల్దార్ మునివేలు పేరొ ్కన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టపాసుల విక్రయశాలలు ఏర్పాటు చేసేవారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో, వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశాలకు దూరంగా టపాసుల విక్రయశాలలు వుండేలా చూసుకోవాలన్నారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా బకెట్లలో ఇసుక, నీరు తదితర వాటిని సిద్ధంగా వుంచుకోవాలన్నారు. అధిక ధరలకు టపాసులు విక్రయించరాదన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడరాదన్నారు. అనుమతి వున్న ప్రాంతాల్లో తప్పా మరెక్కడ టపాసులు విక్రయించరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తహాశీల్దార్ హెచ్చరించారు.

## కనీస మద్దతు ధర కంటే దిగువున పత్తి ధరలు ఉంటే సిసిఐ ద్వారా కొనుగోలు

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
భవిష్యత్తులో పత్తి ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా పత్తి ధర వుంటే వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాన్ని సిసిఐ వారు ప్రారంభించి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తాడిపత్రిమార్కెట్‌యార్డు కార్యదర్శి ఆనంద్ ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి పత్తి కనీస మద్దతుధర 6080 రూపాయల నుండి 6380 రూపాయల వరకు వుందన్నారు. ప్రస్తుతం బహిరంగమార్కెట్‌లో పత్తి ధర దాదాపు 7 వేల నండి 8500 రూపాయల వరకు వుందన్నారు. భవిష్యత్తులో పత్తి ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా వుంటే వెంటనే సిసిఐ వారు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని బుధవారం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిసిఐ వారు చెప్పడం జరిగిందన్నారు. కావునా తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాలకు చెందిన రైతులు భవిష్యత్తులో కనీస మద్దతు ధర కంటే దిగువన పత్తి ధరలు వుంటే తమ పత్తిని సిసిఐ వారు తాడిపత్రి మార్కెట్‌యార్డుతో పాటు కేటాయించిన స్పిన్నింగ్ మిల్లులు నంద్యాలలో కొనుగోలు చేయడం జరుగుతుందని సమావేశంలో తెలియచేయడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర కంటే దిగువున పత్తి ధర వుంటే రైతులు వ్యవసాయమార్కెట్‌కమిటీ కార్యదర్శి ఆనంద్‌కు తెలియచేయాలన్నారు. వెంటనే పత్తి కొనుగోలు జరిగేలా జిల్లా అగ్రిట్రేడ్, మార్కెటింగ్ ఆఫీసర్ అనంతపురం, సిసిఐ వారితో సంప్రదించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలి



ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 19 ప్రభాతవార్త**
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎపి ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాల యందు విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించి ఈరోగ్యసమస్యలను పరిష్కరించాలని బుదవారం ఎంపిడిఓ తేజోత్స్నకు టిడిపి నాయకులు బాబాఫక్రుద్దీన్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు గత కొంత కాలంగ విద్యార్థులు అనారోగ్యలతో బాదపడుతున్నారు. కలుషిత నీరుతాగడంవలన జ్వరాలు,విరేచనాలు, ఒళ్ళునొప్పులు ఇతర ఆరోగ్య సమస్యలతో బాదపడుతున్నారు.వాటర్ ట్యాంక్‌ను శుబ్రపరిచి తాగునీరును అందించాలన్నారు.వైద్యాదికారులతో విద్యార్థులకు వైద్యపరిక్షలు నిర్వహించాన్నారు.నాడు-నేడు పథకం కింద శాశ్వతంగా శుద్దజల ప్లాంట్ ఏర్పాటుచేసి శుబ్రమైన తాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి నాయకులు బాబాఫక్రుద్దీన్, రంగమ్మ,టోపిభాష,షెక్షావలి,అబ్దుల్,మజిద్ తదితిరులు పాల్గొన్నారు.

